# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

## నిజామాబాద్
## కామారెడ్డి

గురువారం 20 నవంబర్ 2025 5 పేజీలు

సూర్య 19వ వసంతంలోకి




### కలెక్టర్ సారూ..
# జర పట్టించుకోరూ..
## - ప్రైమరీ హెల్త్ సెంటర్లో బాలింతలకు చిన్న పిల్లలకు వ్యాక్సిన్లు
## - తీవ్ర సిబ్బంది కొరత.. ఒకపక్క మలేరియా కార్యాలయంతో తీవ్ర ఇబ్బందులు


**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవునిపల్లి పి హెచ్ సి పరిధిలో ప్రతి బుధవారం బాలింతలతోపాటు చిన్న పిల్లలకు టీకాలు వేస్తారు. అందులో భాగంగా దేవుని పల్లి పరిధిలో 12వ వార్డు 35 వ వార్డు 34వ వార్డు పదో వార్డు తో పాటు పాత రాజంపేట పరిధి లోగల ఆశ వర్కర్లు తమ ప్రాంతాలలో ఉన్నటువంటి బాలింతలను చిన్నపిల్లలను ఈ కేంద్రానికి తీసుకు వచ్చి ప్రత్యేక టీకాలు వేయిస్తారు. అంతేకా కుండా ఇక్కడ ఏఎన్ఎంలో కొరతా తీవ్రంగా ఉందని ప్రస్తు తం ఒకే ఒక ఏఎన్ఎం బాలమణి పనిచేస్తుండగా మిగతా ఏడుగురు ఆశ (మిగతా 2లో)

### మహిళల ఉన్నతి- తెలంగాణ ప్రగతి కార్యక్రమం పేరుతో
# ఇందిరమ్మ చీరల పంపిణీకి రంగం సిద్ధం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

నవంబర్ 19 న ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీకి శ్రీకారం.ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయం. ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిజిల్లాలో నవంబర్ 19 నుంచి డిసెంబర్ 9 వరకు మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ వివాదాలకు తావు లేకుండా ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ పారదర్శకంగా జరగాలి. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. బుధవారం సంబంధిత అధికారులతో మినీ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో నిర్వహించి దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా శ్రీకారం చుట్టిన చీరల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లాలో విజయ వంతంగా



నిర్వహించాలని, మండలాల్లో నిర్వహించే ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు . ఈ రోజు నవంబర్ 19 నుండి డిసెంబర్ 09 వరకు ఈ కార్యక్రమాలను నిర్వహించాలని, (మిగతా 2లో)



## ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి
### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అర్హులైన లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలి: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల ను వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి పై సంబంధిత అధికారులు,మూడు మండలాల ఎంపిడిఓ లతో కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మూడు మండలాలైన మద్నూర్, ఎల్లారెడ్డి, భిక్నూర్ మండలాల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పురోగతిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మండలాల వారిగా ప్రోగ్రెస్ ను అడిగి తెలుసు కొని వంద శాతం ఇంటి నిర్మాణ పనులను ప్రత్యేక చొరవ తీసుకుని వివిధ దశలో ఉన్న వాటిని వేగవంతంగా పూర్తి చేసేందుకు (మిగతా 2లో)



### ఇంట్లో దొంగతనం చేసిన నిందితునికి
## 9 నెలల జైలు శిక్ష
## 200/- రూపాయల జరిమాన విధింపు
### జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి పోలీస్ స్టేషన్లో పిర్యాధిదారుడు బీర్కుల సుధీర్ కుమార్, తండ్రి: నర్సయ్య, నివాసం లక్ష్మాంచంద గ్రామం, నిర్మల్ జిల్లా. ప్రస్తుత నివాసం : వీడ విహార్ వెంచర్, భిక్నూర్ గ్రామం, ఇతను ఆగష్టు 2023 నుండి CSI చర్చ్ ఫాదర్ గా భిక్నూర్ గ్రామంలో పనిచేస్తున్నాడు, తన కుటుంబ సభ్యులతో భిక్నూర్ గ్రామంలోనే నివసిస్తునాడు, 2024 అక్టోబర్ 10 నాడు ఇంటికి తాళం వేసి తన కుటుంబ సభ్యులతో కలిసి అతని స్వంత గ్రామానికి వెళ్లి, 2024 అక్టోబర్ 11 నాడు తిరిగి వచ్చి చూడగా ఇంటి తాళం పగలగొట్టి, బీరువా తెరచి అందులో ఉన్న 3 తులాల బంగార మును, 15 తులాల వెండిని గుర్తు తెలియని దొంగలు దొంగతనం చేసి నట్లు గుర్తించారు. ఇట్టి దొంగతనంపై 2024 అక్టోబర్ 11నాడు భిక్నూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభిం చారు. పరిశోధనలో భాగంగా కాలనీవాసులను విచారించినప్ప టికీ ఎలాంటి ఆధారాలు లభించలేదు. అనంతరం చుట్టుపక్కల ప్రాంతం లోని సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలించగా లభించిన ఆధారాల ప్రకా రం, సైంటిఫిక్గా ఆధారాలతో నిర్ధారణ కావడంతో నిందితుడు వేరే జిల్లాలో దొంగతనం కేసులలో జైల్లో నిందితుడు గా వుండడంతో అతని పై సరియగు ఆధారాలతో నిందితుడు అయిన (మిగతా 2లో)

# ఎక్కడి చెత్త.. అక్కడే..!

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి పట్టణంలో కొత్త బస్టాండ్ ప్రధాన రహదారి అశోక్ నగర్ వెళ్లే దారితో పాటు పట్టణంలోని పలుచోట్ల ఇలాంటి పరిస్థితులే! మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి ఎక్కడ చూచినా చెత్తకుప్పలు అక్కడే ఉన్నాయి పారిశుద్ధ కార్మికులు ఉన్నప్పటికీని ప్రజలు ఎన్నుకోబడిన నాయకులు లేనందున అధికార యంత్రాంగం సరిగ్గా పని చేయడం లేదని, పట్టించు కునే నాధుడే కరువైనాడ అన్నట్టు , మున్సిపల్ లోని పలు వీధుల్లో చెత్తకుప్పలు పేరుకుపోయాయి అదేవిధంగా మురికి కాలువలు నిండి ప్రజలకు దుర్వాసన వెలువడి అనారోగ్యం రోగాలకు కారణానికి కారణం



అవుతున్నాయి అసలే ప్రస్తు తం ఈ సీజన్లో దోమలతోని చాలా ఇబ్బంది పడి రోగా లువచ్చి హాస్పిటల్ల చుట్టూ తిరుగుతున్నారు కనీసం ఇప్పుడైనా మున్సిపల్ వాళ్ళు డ్రైనేజీ లోని చెత్తను గాని సర్కిల్లో ఉన్నటువంటి కొన్ని ప్రధాన కూడళ్లలో ఉన్నటు వంటి చెత్తక ుప్పలను తీసి క్లియర్ చేయాలని , లేని ఎడల దుర్గంధం వెలువడి దోమలు ఎక్కువై ఇంకా రోగాలు ఎక్కువ వచ్చే అవకాశం ఉంది అని వాపోయారు.

# కలెక్టర్ సారూ..... జర పట్టించుకోరూ....

**(మొదటి పేజీ తరువాయి)**

వర్కర్లు ఉన్నారని తెలిపారు. ఏఎన్ఎం బాలమణి మాట్లాడుతూ నేను ఒక్కదాన్నే పని ఒత్తిడి చాలా వరకు ఉందని ఇంకొకరు ఉంటే ఇద్దరము కలిసి సుమారు 18 వేల పాపులేషన్ కలిగిన ఈ సెంటర్లో పనిచేయడానికి వీలుంటుంది ఒకరితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఆశ వర్కర్లు ఉన్నప్పటికీ ఇంకొక ఏఎన్ఎం ను ఇస్తే బాగుంటుందని వారు అన్నారు. ప్రతివారం బుధవారం రోజున ఈ టీకాలు వేస్తామని వారు తెలిపారు.ఈ సందర్భంగా సుమారు 50 నుంచి 80 మంది వరకు బాలింతలు తోపాటు వారి పిల్లలు వచ్చి టీకాలు వేయించుకుంటారని ఆమె తెలిపారు.ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఈ టీకాలు వేస్తున్నట్లు వారు తెలిపారు. తమ గోడును ఉన్నతాధికారులు పట్టించుకోవడంలేదని వారు వాపోయారు. ఇప్పటికైనా సరైన సిబ్బందిని ఇవ్వాలని కోరారు. ఇదే సెంటర్లోలిమలేరియాలి లికార్యాలయంలిలికూడా ఉంది దీంతో మలేరియా దోమలకు నిలువ ఉంచినటువంటి పిచికారి చేసే మందు కూడా నిల్వ ఉంచుతారు ఈ మందు వల్ల తీవ్రమైన వాసనతో భరించలేని మందుల వాసన కు ఇక్కడికి వచ్చే బాలింతలతో పాటు పిల్లలు మెడికల్ స్టాఫ్ తీవ్ర అనారోగ్యాలకు గురికావాల్సిన పరిస్థితి ఏర్పడింది పై అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా గాని దీన్ని పట్టించుకునే నాధుడే లేకుండా పోయారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్యాధికారిణి పట్టించుకోని మలేరియా కార్యాలయాన్ని ఇక్కడి నుంచి తరలించాలని వారు కోరారు. ఇక్కడే ఉంటే ఎంతో మంది అనారోగ్య కారణాలతో ఇబ్బందులు పడతారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## మహిళల ఉన్నతి- తెలంగాణ ప్రగతి కార్యక్రమం పేరుతో ఇందిరమ్మ చీరల పంపిణీ కి రంగం సిద్ధం....

**(మొదటి పేజీ తరువాయి)**

జిల్లాలో ఎంతమంది మహిళలకు చీరల పంపిణీ చేశారన్న వివరాలు సమగ్రంగా డేటా సేకరణ చేపట్టాలని తెలిపారు. పండుగ వాతావరణం లో ఘనంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని ఆన్నారు నియోజక వర్గాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని,18 ఏళ్ళ పైబడిన మహిళలు చీరలకు అర్హులని, పౌర సరఫరాల డేటా ప్రకారం 311922 మంది మహిళలు చీరలు పొందడానికి అర్హులని తెలిపారు. అంతకుముందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటి సీఎం బట్టి విక్రమార్క, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి లతో కలిసి బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఇందిరా మహిళా శక్తి సంఘాల తో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీని ఈ రోజు ప్రారంభించుకున్నాం అని, ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయం , ఇందులో భాగంగా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలన్నారు .ఒక పండగ వాతావరణం లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని, మహిళల ఉన్నతి- తెలంగాణ ప్రగతి కార్యక్రమం పేరుతో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడమే కాదు,వాటికి మహిళలను యజమానులను చేశామని,స్కూల్స్ లో యూనిఫారం కుట్టే కుట్టుపని బాధ్యత మహిళా సంఘాలకే అప్పగించాం, ఇందిరమ్మ క్యాంటీన్లు, శిల్పారామంలో 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశాం ,ఆన్ లైన్ మార్కెట్ కోసం అమెజాన్ తో సంప్రదింపులు చేస్తున్నాం అని తెలిపారు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోందన్నారు.పూర్తి వివరాలతో ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని గ్రామీణ ప్రాంతాల్లో ఇవాళ్టి నుంచి డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందని మార్చి 1 నుంచి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందన్నారు.కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన సందర్భం లో వివాదాలకు తావు లేకుండా ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, మదన్ మోహన్, డి ఆర్ డి ఓ సురేందర్, ఇందిరా మహిళా శక్తి సంఘాల, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ చేసిన సేవలు మరువలేనివి

**సూర్య- బిక్కనూర్**



దేశానికి ప్రధానిగా స్వర్గీయ ఇందిరాగాంధీ ఎన్నో సేవలు చేశారని, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి చెప్పారు. బుధవారం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గరీబి హటావో అనే నినాదంతో దేశంలో ప్రతి పేదవాడికి అన్ని సౌకర్యాలు కల్పించిన ఘనత ఇందిరాగాంధీకి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గంగాల భూమయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అందె దయాకర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ తాటిపాముల లింబాద్రి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, కోటాను స్వామి, నీల ఆంజనేయులు, సొసైటీ డైరెక్టర్ సాజిద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిద్ధిరాములు, నాయకులు మద్దూరి రవి, కర్నాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## వేల్పూర్ లో నలుగురికి జైలు శిక్ష

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ గ్రామానికి చెందిన కనికరం రాజేశ్వర్ గద్దం బాలకిషన్లు మద్యం మత్తులో న్యూసెన్స్ చేసినందుకుగాను వారిపై సిటీ పోలీస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి ఆర్మూర్ కోర్టులో ప్రవేశపెట్టగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గట్టు గంగాధర్ వారికి ఇద్దరికీ రెండు రోజుల జైలు శిక్ష విధించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపిన రాజ భూషణ్ నరసయ్యలకు మోటార్ వెహికల్ చట్టం ప్రకారం వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా ఐదు రోజుల జైలు శిక్ష విధించడం జరిగిందని ఎస్ఐ సంజీవ్ తెలిపారు.

## మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**సూర్య- నవీపేట్**



దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన వీర వనిత మాజీ ప్రధానమంత్రి ఇంద్ర గాంధీ 108వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారత దేశ మాజీ ప్రధానమంత్రి దివంగత నేత ఇందిరాగాంధీ జయంతి వేడుకలలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పట్టణ అధ్యక్షులు భగవాన్ మాట్లాడుతూ. మొట్టమొదటి భారత దేశ మహిళా ప్రధానిగా పని చేసిన ఆమె దేశం కోసం తన ప్రాణాలను త్యాగం చేశారని గుర్తు చేశారు. జాతీయ ఆహార భద్రతను తీసుకువచ్చిన ఘనత ఆమెకే దక్కుతుందని అన్నారు. దేశ రక్షణ కోసం అణు భద్రతను తీసుకువచ్చిన వీర వనితగా పేరు పొందినారని, దేశం కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమైనవని కొనియాడుతూ స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు మొస్రా సాయరెడ్డి, సంజీవ్ రెడ్డి, నవీన్ రాజ్, షేక్ మూసా, భీమర్తి మోహన్, ఆవేజ్ ఖాన్, షేక్ ముస్తాక్, జబీర్, వసంత్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్కొండలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

**సూర్య బాల్కొండ**



మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు,బాల్కొండ మండల కేంద్రంలో స్కూల్ గ్రౌండ్ వద్ద బాల్కొండ నియోజకవర్గం యూత్ ఉపాధ్యక్షులు సట్ల ప్రవీణ్,ఆధ్వర్యంలో నాయకులు ఇందిరాగాంధీ పూలమాల వేసి నివాళు లార్పించారు, అనంతరం కార్యకర్తలు స్థానికులు స్వీట్లు పంచిపెట్టారు, ఈ కార్యక్రమంలో బాల్కొండ మండల యూత్ ఉపాధ్యక్షులు విక్కీ, చాట్ల నరేష్,కుందారపు శ్రీనివాస్, అన్వర్,సాయన్న, నవీన్, రాజు, వినేష్,వాహబ్, ముజార్, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో పూల దండ వేసి స్వీట్లు పంచి జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## ఇంట్లో దొంగతనం చేసిన నిందితునికి 9 నెలల జైలు శిక్ష 200/- రూపాయల జరిమాన విధింపు

**(మొదటి పేజీ తరువాయి)**

భైరవగారి హరీష్ కుమార్ తండ్రి వెంకటేష్ పై అభియోగ పత్రం వేయడం జరిగింది, కోర్టు అన్ని ఆధారాలను పరిశీలించి నిందితుడు నేరాన్ని ఒప్పుకోవడంతో కేసు రుజువు కావడం జరిగినదని గౌరవ కామారెడ్డి స్పెషల్ మొబైల్ కోర్ట్ మెజిస్ట్రేట్ శ్రీమతి బి. దీక్ష నిందితునికి 9 నెలల జైలు శిక్ష మరియు 200/- ఫైన్ విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగినది. పోలీస్ తరపున వాదనలు వినిపించిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి ఎం. రజని, ఈ కేసును సరియైన పద్ధతిలో విచారణ చేసిన అప్పటి భిక్నూర్ ఎస్‌హెచ్ఓ యస్. సాయి కుమార్, ప్రస్తుత ఎస్‌హెచ్ఓ డి. ఆంజనేయులు, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్ఐ జె. రామేశ్వర్ రెడ్డి, సీడీఓ యస్. రాజశేఖర్. ల ను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించారు.

## ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి...

**(మొదటి పేజీ తరువాయి)**

చర్యలు చేపట్టాలన్నారు. మద్నూర్ మండలం లో మొత్తం 626 మంజూరై మార్కౌట్ కాగా అందులో 426 ఇళ్లు ప్రోగ్రెస్ లో ఉన్నాయని, ఎల్లారెడ్డి మండలం లో 337 కి 325 అప్రూవల్ కాగా 225 నిర్మాణ పనులు వివిధ దశలో ఉన్నాయని, బిక్నూర్ మండలం లో 669 లో 656 అప్రూవల్ లో 495 మార్కౌట్ వివిధ దశలో ఉన్నాయని తెలిపారు పెండింగ్ లో ఉన్న వాటిని త్వరగా నిర్మాణ పనులు చేపట్టాలని నిర్లక్ష్యం చేయకుండా ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆన్నారు. ఈ సందర్భంగా ఇంకా ఆయా మండలాల్లో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి ప్రతిపాదనలు పంపాలని సూచించారు.. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రజల గృహావసర సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం సామాజిక, ఆర్థికంగా పేద ప్రజలకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు.అర్హుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని, పథకానికి సంబంధించిన సమాచారం గ్రామ, వార్డు స్థాయిలో లబ్ధిదారులు అవసరమైన పత్రాలు సమర్పించి, సమయానికి దరఖాస్తులు పూర్తి చేసుకునేల అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. పథకం అమలు ప్రక్రియ వేగవంతం చేయడానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గృహ నిర్మాణం చేపట్టే ప్రతి అర్హత కుటుంబం ప్రభుత్వం అందిస్తున్న సహాయం, సబ్సిడీలు, సౌకర్యాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మదన్ మోహన్, డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ రవితేజ,సీఈఓచందర్, %సత్రీజూశీ%,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ నియామక పత్రాన్ని అందజేసిన డి ఈ

**సూర్య బోధన్**



బోధన్ డివిజన్ పరిధిలోని ఎడపల్లి గ్రామానికి చెందిన జూనియర్ లైన్మెన్ మహేందర్ కొద్ది నెలల క్రితం విధి నిర్వహణలో భాగంగా విద్యుత్ షాక్ తగిలి మృతి చెందడం జరిగింది. విద్యుత్ శాఖ తరపున మహేందర్ సతీమణి నాగలక్ష్మికి ఉద్యోగాన్ని కల్పించారు. ఈ మేరకు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు నియామక ఉత్తర్వులను జారీ చేయడంతో ట్రాన్స్కో ఎస్ఈ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందించారు. ఆమెకు జిల్లా కేంద్రంలోని విద్యుత్ శాఖ రెవిన్యూ శాఖ కార్యాలయంలో ఉద్యోగాన్ని కల్పించారు. బోధన్ ట్రాన్స్కో డి ఈ ముక్తార్ అలీ ఆమెను అభినందించారు. విధులలో తక్షణమే చేరి శాఖ పరంగా ఉన్నతమైన స్థానాలలోకి చేరుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో ఉద్యోగుల సంఘం 1104 నాయకులు రాజు శివప్రసాద్, కాంగ్రెస్ నాయకులు ఎల్లయ్య యాదవ్, సంజీవరెడ్డి, ట్రాన్స్కో ఉద్యోగులు, కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు

## పాముకాటుతో పాడి గేదే మృతి.

**సూర్య,బీర్కూర్**



బీర్కూర్ మండల కేంద్రంలో కామేశ్వరరావు అనే రైతుకు చెందినటువంటి గేదె పాముకాటుతో మృతి చెందిందని బాధితుడు తెలిపారు. రోజు 10 లీటర్ల పాలు ఇచ్చేదని గేదె మృతితో లక్ష రూపాయల నష్టం వాటిల్లిందని గతంలో నెలరోజుల క్రితం ఒక గేద మృతి చెందినదని బాధితుడు తెలిపాడు. అధికారులు స్పందించి ఆర్థిక సహాయం అందించాలని ఆయన వేడుకున్నారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ చీరల పంపిణీ

**- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి - మహిళల ఆర్థిక, సామాజిక అభ్యున్నతికి కృషి చేయాలని సమాఖ్య ప్రతినిధులకు పిలుపు**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ జిల్లాలో పూర్తి పారదర్శకంగా జరిగేలా కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో కలిసి సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, మహిళా సమాఖ్య ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి వీ.సీలో పాల్గొన్న సమాఖ్య ప్రతినిధులకు కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో "మహిళల ఉన్నతి – తెలంగాణ ప్రగతి" కార్యక్రమం పేరుతో ఇందిరమ్మ చీరల పంపిణీకి చర్యలు తీసుకున్నామని అన్నారు. ఎలాంటి విమర్శలు, పొరపాట్లకు తావులేకుండా క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర పంపిణీ అయ్యేలా సమాఖ్య ప్రతినిధులు కృషి చేయాలని అన్నారు. చీరల పంపిణీ కార్యక్రమం పర్యవేక్షణ కోసం నియోజకవర్గానికి ఒకరు



చొప్పున స్పెషల్ ఆఫీసర్ ను నియమిస్తున్నామని అన్నారు. నిర్ణీత గడువు లోపు చీరల పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ చీరల పంపిణీ కోసం ప్రతి గ్రామంలో 18 సంవత్సరాలు నిండిన యువతులు, మహిళల వివరాలను పక్కాగా సేకరించాలని సూచించారు.కాగా, రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ఇతోధికంగా తోడ్పాటును అందిస్తూ, అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని కలెక్టర్ గుర్తు చేశారు. ప్రభుత్వ తోడ్పాటుతో మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించడమే కాకుండా సామాజికంగా కూడా ప్రగతి పథంలో పయనించేలా సమాఖ్యలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహిళా సంఘాల సభ్యులందరూ ఉచిత ఆరోగ్య పరీక్షలు చేసుకుని, అవసరమైన వారు చికిత్సలు పొందేలా మహిళా సమాఖ్యలు చొరవ చూపాలన్నారు. అదేవిధంగా ప్రతి మహిళ చదువుకునేలా వయోజన విద్యా కార్యక్రమం విజయవంతానికి తోడ్పాటును అందించాలని కలెక్టర్ సూచించారు. చదువు నేర్చుకున్న వారు ఓపెన్ ఎస్సెస్సీ, ఇంటర్ పరీక్షలు రాసేలా ప్రోత్సహించాలన్నారు. కల్తీ కల్లు, మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై, ప్రత్యేకించి గర్భిణీలు వీటికి దూరంగా ఉండేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారని కలెక్టర్ అభినందించారు. ఇదే స్ఫూర్తితో కృషి చేస్తూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియను సాఫీగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్ రావు, మున్సిపల్ కమిషనర్లు, మహిళా సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని జయంతి వేడుకలు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఏనుగు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె దేశానికి చేసిన సేవలను కొనియాడారు. నేటి యువత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్ రెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మద్ది సూర్యకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వినోద్ గౌడ్, శశి కుమార్, యాదిరెడ్డి పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ విధానాల వల్ల ఇబ్బందులు

**- ప్రజా సదస్సులో రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్**

**సూర్య- నవీపేట్**




కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల పేద ప్రజలు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని వ్యవసాయ, కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలో గల ఎస్ ఆర్ గార్డెన్ లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సిఐటియు మండల కన్వీనర్ నాయక్ వాడి శ్రీనివాస్ అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేసిన ప్రజా సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన బుర్రి ప్రసాద్ మాట్లాడుతూ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల పేద ప్రజలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతు, కార్మిక, పేదలకు పట్ల వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారని తెలిపినారు. ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడుస్తూ, దేశవ్యాప్తంగా 7 కోట్లు, రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల ఉపాధి హామీ జాబ్ కార్డులను తొలగించి పేదల పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓటర్ లిస్టులో అవకతవకలకు పాల్పడుతూ వారికి వ్యతిరేకంగా ఉన్న ఓట్లను తొలగించి బీహార్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చారని తెలిపారు.మతాల పేరుతో ప్రజలను విభజించి కేంద్రంలో పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించకుండా, కూలీలకు ఉపాధి అందకుండా తీవ్ర నష్టం చేకూర్తున్నారని తెలిపారు. గ్రామ అభివృద్ధి కమిటీల వల్ల వివిధ కులాలపై ఉన్నత వర్గాల దాడులు పెరగడంతో కులవృత్తిదారులు మామూలు ఇవ్వాల్సి వస్తుందని ఆరోపించారు. ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రజా సంఘాల ఐక్య పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ది వెంకట్రాములు, పల్లపు వెంకటేష్, సుజాత, రమేష్ బాబు, కోయేడి నర్సింహులు, కొండ గంగాధర్, ఆంజనేయులు, గోవింద్, దేవేందర్ సింగ్, గౌతం, శేఖర్, మహబూబ్ అలీ, సావిత్రి, రమాదేవి, వసంత్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందించిన షబ్బీర్ అలీ


**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలోని 44 వార్డుకు చెందినటువంటి బాదం రాము ఆరోగ్య పరిస్థితి బాగోలేదని తెలుసుకొని షబ్బీర్ అలీ ప్రభుత్వ సలహా దారు సీఎం సహాయ నిది నుండి చెక్కును అందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవడం జరిగింది , ఈరోజు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు కైలాస శ్రీనివాసరావు కైలాస , శ్రీనివాస్ రెడ్డి ,రాజేశ్వర్ , చాట్ల రాజేశ్వర్ గంగాధర్ , గోనె శీను ప్రభాకర్ లక్ష్మణ్ శ్రీనివాస్ సత్యం తదితరులు చెక్ ను అందించే కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మున్సిపల్ పారిశుద్ధ కార్మికుని కూతురు పెళ్లికిఆర్థిక సాయం

**సూర్య కామారెడ్డి టౌన్**



ఈరోజు కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ లో పనిచేస్తున్నటువంటి పరిశుద్ధకార్మికుడు షేక్ మహబూబ్ కూతురి పెళ్లి సందర్భంగా వారి ఆర్థిక పరిస్థితి దృష్టిలో పెట్టుకొని వారి కుటుంబానికి పెళ్లి కానుకగా 40 వేల రూపాయలు చేయూత అందజేసిన టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి,ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు,పంపరి శ్రీనివాస్,జూలూరి సుధాకర్, చాట్ల వంశీ, సాయి బాబా, మున్సిపల్ యూనియన్ లీడర్, ప్రభాకర్, ఆనంద్, ప్రభు, జ్యోతి, దీవెన, పాల్గొన్నారు.

## ఫారెస్ట్ నర్సరీ లను తనిఖీ చేసిన రాష్ట్ర అటవీశాఖ విజిలెన్స్ అధికారులు

**- ఫారెస్ట్ ప్లాంటేషన్, నర్సరీ నిర్వహణ తీరు బావుంది**

**- రాష్ట్ర అటవీశాఖ విజిలెన్స్ టీం అధికారులు**

**సూర్య, నాగిరెడ్డిపేట్**

నాగిరెడ్డిపేట అటవీ శాఖ పరిధిలో అధికారులు నిర్వహిస్తున్న మొక్కల పెంపకం, నర్సరీల పనితీరు బాగుందని రాష్ట్ర అటవీశాఖ విజిలెన్స్ టీం ఎఫ్ఆర్వో వీరేశం అన్నారు. బుధవారం అటవీ శాఖ రేంజ్ పరిధిలోని తాండూర్ ప్లాంటేషన్, మాల్ తుమ్మెద ఫారెస్ట్ నర్సరీ, లింగంపేట్ మండలంలోని రామాయిపల్లి ఫారెస్ట్ నర్సరీలను రాష్ట్ర అటవీ శాఖ బిజినెస్ బృందం అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూర్ గ్రామ శివారులోని అటవీ శాఖ భూమిలో నిర్వహిస్తున్న ప్లాంటేషన్ లో 11 వేల 500 మొక్కల పెంపకం బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ఫారెస్ట్ నర్సరీలలో మొక్కలు పెంపకం సక్రమంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎఫ్ ఆర్ వో వాసుదేవ్, డిప్యూటీ ఎఫ్ ఆర్ వో రవికుమార్, బీట్ ఆఫీసర్లు నవీన్, సమ్రిన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మంజూరు పత్రాల అందజేత

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం పడగల్ గ్రా మంలో రెండో విడత మంజూరు అయిన ఇందిరమ్మ గృహా ల మంజూరు పత్రాలను కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. పేదవాడి సొంత ఇంటి కల నిర్మాణం కాంగ్రెస్ లక్ష్యమని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు తెలిపారు. లబ్ధిదారులు నిర్మాణాలను త్వరగా ప్రారంభించి నట్లయితే బిల్లులు వెనువెంటనే అందించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సజన్ కుమార్, హౌసింగ్ ఏఈ ప్రశాంత్ ,కాంగ్రెస్ నాయకులు తలారి జాన్, ముకుందూ రాజముత్యం, నల్ల రాజు, గడ్డం రంజిత్, కొట్టాల చిన్నారెడ్డి, బొంబాయి గంగాధర్, గైని నరేందర్, లబ్ధిదారులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బహుమతులు అందజేత


**సూర్య మోపాల్**

మోపాల్ మండల్ బోర్గం( పి) లోని సాయి గంగా శరణలయంలో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవన్ని పురస్కరించుకొని వృద్దులకు ఆటల పోటీలు నిర్వహించారు. మహిళ శిశు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో ఆరోగ్య పరీక్షలు చేసి ఆహార నియమాలు, యోగ, పరిశుభ్రత పై అవగహన కల్పించారు. మ్యూజికల్ చైర్ తదితర పోటీలు నిర్వహించి విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమం లో వైద్యులు అజమాల్, సామ్రాట్ సంతోషకుమార్, సీఎచ్ వో భూలక్ష్మి, ఎచ్ ఎస్ రవీందర్, అంగన్ వాడి సూపర్ వైజర్లు స్వర్ణలత, స్వరూప, యోగ శిక్షకుడు విజయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమం భారతీయ జనతా పార్టీతోనే సాధ్యం

**-భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు నాగేల్ల సాయికిరణ్**

**సూర్య,బీర్కూర్**




రైతుల సంక్షేమం భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని పార్టీ మండల అధ్యక్షుడు నాగేల్ల సాయికిరణ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ కోయంబత్తూర్ లో పీఎం కిసాన్ 21 విడత రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేయడం జరిగిందని, సంవత్సరానికి 6000 ఎకరానికి 2000 రూపాయల చొప్పున రైతుల సంక్షేమం కోసం భాజాపా ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని దేశవ్యాప్తంగా రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం రైతు వేదికలో పీఎం కిసాన్ కార్యక్రమం రైతులతో వీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాజేష్, సహకార సంఘం కార్యదర్శి భూమయ్య, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయంబర్స్‌మెంట్ విడుదల చేయకపోతే...విద్యార్థుల పవరేంటో చూపిస్తాం...

**సూర్య బోధన్**

తెలంగాణ విద్యార్థి పరిషత్ అధ్వర్యంలో బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పెండిరగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తు బుధవారం జూనియర్ కాలేజీ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా వచ్చి ధర్నా నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి పరిషత్ బోధన్ డివిజన్ అధ్యక్షులు మీసాలే నాగేష్ మాట్లాడాడుతు పెండిరగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని అన్నారు. అలాగే పేద మధ్యతరగతి విద్యార్థుల జీవితాలతో చెలగటం అడుతున్నారని, ప్రైవేట్ కాలేజీల్లో ఇంటర్ పూర్తి అయిన తర్వాత వారి యొక్క సర్టిఫికెట్లు ఇవ్వని పరిస్థితి వచ్చింది, అటు ప్రభుత్వ ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్‌ను విడుదల చేయకపోవడం ముఖ్య కారణం, విద్యార్థులు డబ్బులు కట్టలేని పరిస్థితి వచ్చింది. కావున చదువుకోలేక మధ్యలోనే ఆపేస్తా వున్నారు ఇప్పటి వరకు రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేకపోవటం సిగ్గు చేటు అని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యేలు మంత్రులు రోడ్ల పైనా ఎలా తిరుగుతారో మేము చూస్తాం అని ఆయన అన్నారు. ఎక్కడికక్కడ వారి కాన్వాయిలను అడ్డుకుంలామని, అలాగే రానున్న రోజుల్లో జెడ్పిటిసి ఎంపిటిసి సర్పంచ్ ఎన్నికలలో విద్యార్థుల పవర్ ఏంటో చూపిస్తామన్నారు. అలాగే ముఖ్యంగా విద్యార్థులకు చదువుకు దూరం చేస్తా వున్నారు, విద్యార్థులు చదువుకుంటే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారని వారి భయం అని అన్నారు. అలాగే ఎమ్మెల్యేలు ఎక్కడికైనా వెళితే వారికి పెద్ద ఎత్తున స్వాగతం పలకడం వంటివి చేస్తున్నారు కానీ విద్యార్థులకు మాత్రం పెండిరగ్ బాకాయిలు మాత్రం విడుదల చేయడం లేదని, ఆరు గ్యారంటీ లు అని ప్రజలను మోసం చేసారు, దొంగ హామీల పేరుతో ప్రజలకు, నిరుద్యోగ యువకులకు విద్యార్థులకు అందరిని మోసం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పంధించి పెండిరగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో బోధన్ డివిజన్ కార్యదర్శి నిఖిల్, బోధన్ పట్టణ కార్యదర్శి వీరేష్, విశాల్, నవదీప్, మహేష్, సాయికృష్ణ, సాయి చరణ్, విఘ్నేష్, మణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## సాయా కొనుగోళ్ల పరిమితి పెంపు

**- మార్క్ఫెడ్ డిఎం శశిధర్ రెడ్డి**

**సూర్య కామ రెడ్డి జిల్లా ప్రతినిది**



సోయా కొనుగోలు పరిమితి ఒక ఎకరానికి 10 క్వింటాలకు ప్రభుత్వం పెంచడం జరిగిందని కామారెడ్డి జిల్లా మార్కపేట్ డిఎం శశిధర్ రెడ్డి బుధవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఒక ఎకరానికి సోయా కొనుగోలు పరిమితి 7 క్వింటాళ్ల 62 కిలోల నుంచి 10 క్వింటాళ్లకు పెంచడం జరిగిందని ఆయన పేర్కొన్నారు రైతులు మాన్యత ప్రమాణాలతో తేమ శాతం లేకుండా తీసుకురావాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. అలాగే రైతుల పేర్లతో దళారులు ఎవరైనా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మితే ఆ స్టాక్ ను సిజ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం అని అన్నారు. ఈ అవకాశాన్ని కామారెడ్డి జిల్లా సోయా రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఉత్తమ కవిత వినిపించిన కవి లెక్చరర్ వైద్య శేషరావును సన్మానించిన గ్రంధాలయ చైర్మన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కేంద్ర గ్రంథాలయం లో 58 వ జాతీయ గ్రంథాలయ వారో త్సవాల సందర్భంగా పుస్తక పఠనం అనే అంశం పై బుధవారం రోజున కవి సమ్మేళనం లో ఉత్తమ కవిత వినిపించిన కవి,లెక్చరర్ ఉమా శేషారావు వైద్య ను కామారెడ్డి గ్రంథాలయ సంస్థ చెర్మెన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి చేతుల మీదుగాశాలువ,జ్ఞాపిక తో సన్మానించారు. అనంతరం ఈ కార్య క్రమంలో సమన్వయ కర్తలుగా గఫుర్ శిక్షక్, రుద్రాంగి రమేష్ తో పాటు అథితులుగా అంబిర్మనోహర్రావు.మోత్కూరి అశోక్ కుమార్ తో పాటు జిల్లా కు చెందిన కవులు కళాకారులు గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాలో పీఎం కిసాన్ 21వ విడత నిధుల జమ

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలం తలమడ్ల గ్రామంలోని రైతు వేదికలో బుధ వారం పీఎం కిసాన్ 21వ విడత నిధులు జమ చేసిన విషయాన్ని మండల అధ్యక్షుడు సావుసాని సంపత్ రెడ్డి తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కోయంబత్తూరులో దేశవ్యాప్తంగా రైతుల ఖాతాల్లో నిధులు జమ చేసినట్లు పేర్కొన్నారు. ఈ పథకం కింద సంవత్సరానికి రూ.6,000 లను మూడు దఫాలుగా రైతులకు అందజేస్తారని తెలిపారు. ఇప్పటివరకు 11 కోట్ల మంది రైతులకు రూ.3.70 లక్షల కోట్ల రూపా యలు నేరుగా జమ చేసినట్లు వెల్లడించారు. పీఎం కిసాన్ రైతుల సంక్షేమా నికి ఎంతో ఉపయోగకరమని అన్నారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏ.ఈ.వో బాలకిషన్ సొసైటీ డైరెక్టర్ రాములు మిల్క్ సొసైటీ డైరెక్టర్ పండరి. రైతులు పాల్గొన్నారు..

## సంప్రదాయబద్ధంగా 'ఫ్రెండ్షిప్ గాజుల' కార్యక్రమం

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రంలో బుధవారం మహిళలు ఆనందంగా, స్నేహభావంతో 'ఫ్రెండ్షిప్ గాజుల' కార్యక్రమాన్ని నిర్వహించారు. పరస్పరం గాజులు పెట్టుకొని ఒకరితో ఒకరు స్నేహాన్ని మరింత బలపరుచుకునే ఈ వేడుకలో పెద్ద సంఖ్యలో మహిళలు స్వచ్ఛందంగా కూడిన మహిళలు పరస్పరం గాజులు అలంకరించుకునుతూ పరస్పర సహకారం, ఐక్యత, స్నేహబంధం ప్రాముఖ్యతను గుర్తుచేసుకున్నారు. ఈ చిన్న సంబరంతో మహిళల్లో ఆనందం, ఉత్సాహం నిండిపోయింది. కార్యక్రమంలో స్థానిక మహిళా సంఘాల సభ్యులు, యువతీ యువకులు పాల్గొని కార్యక్రమాన్ని మరింత ఉత్సాహవంతంగా మార్చారు.



## తెలంగాణ డాక్టర్స్ ఎక్సలెన్స్ 2025 అవార్డు కు మాతృశ్రీ హాస్పిటల్ డా!!శ్రావణిక రెడ్డి ఎంపిక

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**



హైదరాబాదులో హైటెక్ సిటీలో జరిగినటువంటి తెలంగాణ ఎక్సలెన్స్ 2025 అవార్డు ప్రధానోత్సవం భాగంగా బుధవారం కామారెడ్డి జిల్లా చెందిన మాతృశ్రీ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డా!! శ్రావణిక రెడ్డి ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ట్ రిటార్డ్ ఐపీఎస్ జేడీ లక్ష్మీనారాయణ చేతుల మీదుగా అందచేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు ఈటెల రాజెందర్ తో పాటు కాంగ్రెస్ ప్రముఖులు పాల్గొనడం జంగినది.ఈ అవార్డు కి ఎంపిక చేయడం మరువలేని సందర్భంగా చాలా సంతోషంగా వుందని డా!! శ్రావణిక రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

## రోటరీ,పిఎఫ్ ఐ ఆధ్వర్యంలో వీల్ చైర్స్, బెడ్స్& కుట్టు మిషన్ల పంపిణీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

పీపుల్ ఫర్ ఇండియా వారి సహకారంతో రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో నేడు గర్గుల్ సమీపంలోని పిఎఫ్ఐ సెంటర్ వద్ద వికలాంగ విద్యార్థులకు వీల్ చైర్స్ మరియు బెడ్స్ అదే విధంగా మహిళలకు కుట్టు మిషన్స్ మరియు కంప్యూటర్ నేర్చుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కామారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ దినేష్ గారు, ప్రత్యేక ఆహ్వానితులుగా టి యు ప్రొఫెసర్ లలిత గారు రోటరీ అసిస్టెంట్ గవర్నర్ జైపాల్ రెడ్డి గారు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు వై. శంకర్, కార్యదర్శి కృష్ణ హరి రోటరీ సభ్యులు సుధాకర్ మరియు పిఎఫ్ఐ నుంచి అరవింద్ గారు జోసెఫ్ గారు, అనిల్, నవీన్ మహిళలు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు గ్రీన్ బోర్డు వితరణ

**సూర్య- నవీపేట్**



మండల కేంద్రంలో గల తడగాం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యారులకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ రాజ్ మంగళవారం గ్రీన్ బోర్డును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించి ఉన్నతంగా తీర్చిదిద్దాలని కోరినారు. ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. అనంతరం గ్రీన్ బోర్డును పాఠశాల విద్యార్థుల కొరకు అందజేసిన నవీన్ రాజ్ ను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్య కమిటీ అధ్యక్షురాలు రజిత, ప్రధానోపాధ్యాయురాలు అరుణ, ఉపాధ్యాయులు శంకర్, సుదర్శన్, విద్యా వాలంటరీ వాణి తదితరులు పాల్గొన్నారు.

## చలికాలం జాగ్రత్తల పై ప్రజలకు అవగాహన కల్పించాలి

**- ఎల్లారెడ్డి డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ హిమబిందు**

**సూర్య నాగిరెడ్డిపేట్**



చలికాలంలో చలి బారి నుండి రక్షించుకునేందుకు గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ హిమ బిందు అన్నారు. బుధవారం ఆమె మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చలి కాలంలో ఉష్ణోగ్రతలు తగ్గి, చలి తీవ్రత ఎక్కువగా ఉందని చిన్నపిల్లలు, పెద్దలు జలుబు, దగ్గు, జ్వరం మొదలైన వ్యాధుల భారిన పడే అవకాశం ఉంటుందన్నారు. ప్రజలు జాగ్రత్తలు తీసుకుని ఆరోగ్యం కాపాడు కునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యులు వైద్య సిబ్బంది సరైన వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ సృజన్ కుమార్, సి హెచ్ ఓ ఠాగూర్, హెచ్ ఈ ఓ గోవిందా రెడ్డి, సూపర్వైజర్లు సునంద, సుభాషిని, అనిల్ డేవిడ్, ఫార్మసిస్ట్ జయశ్రీ, మానస, సిబ్బంది ఉన్నారు.

## రెండవ విడత 108 ఇందిరమ్మ గృహాల మంజూరు

**సూర్య వేల్పూర్**



కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇంటి నిర్మాణాల కోసం ఇందిరమ్మ పథకం కింద నిర్మించుకోవడానికి మొదటి విడత మంజూరు చేసిన గృహాలు పూర్తికావస్తున్న దృష్ట అదే విధంగా వేల్పూర్ మండలంలోని 108 గృహాలు రెండవ విడతగా మంజూరైనట్లు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం నర్సారెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా వేల్పూర్ మండల కేంద్రంలోని లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేయడం జరిగింది. అదేవిధంగా అక్లూర్ గ్రామంలో రెండో విడత మంజూరైన పత్రాలను కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు అందజేసి ఇంటి నిర్మాణానికి కూడా మార్కౌట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో వేల్పూర్ పంచాయతీ సెక్రటరీ వినోద్ అక్లూర్ పంచాయతీ సెక్రటరీ సతీష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రమణ, రాజేశ్వర్ ,లహరి, లావణ్య, రాజేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లారెడ్డి, సురేందర్, పద్మారావు ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేందర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బస్తీ దవాఖానా, వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులను సమీక్షించిన సబ్ కలెక్టర్

**సూర్య బోధన్**



బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో మున్సిపాలిటీ డీఈఈ యోగేష్‌తో కలిసి 32వ వార్డులోని బస్తీ దవాఖానాను పర్యవేక్షించారు. అక్కడ జరుగుతున్న మరమ్మత్తు పనులను పరిశీలించి, అన్ని పనులను వేగవంతం చేసి అత్యంత త్వరలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. తదుపరి రాకాసిపేటలోని వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (డబ్ల్యూటీపీ)ను సందర్శించి, అక్కడ జరుగుతున్న ఫిల్టర్ మీడియా మార్పిడి పనుల పురోగతిని పరిశీలించారు. అనంతరం పాత డబ్ల్యూటీపీని కూడా పరిశీలించిన సబ్ కలెక్టర్, ప్లాంట్ పునరుద్ధరణకు అవసరమైన అంశాలను అధ్యయనం చేసి, తగిన ప్రతిపాదనలు సమర్పించాల్సిందిగా ఇంజనీర్లను ఆదేశించారు.పట్టణ ప్రజలకు మెరుగైన ఆరోగ్య, శుద్ధ నీటి సదుపాయాలు అందించడంలో ఈ చర్యలు కీలకమని అధికారులు గురించి చర్యలు చేపట్టాలని తెలిపారు.

# రైతు కుటుంబంలో జన్మించి ప్రజా నాయకుడిగా ఎదిగిన నేత...!

**- అవకాశం వస్తే మళ్లీ బీఆర్ ఎస్ నుంచి జడ్పీటీసీ గా పోటీ చేస్తా. - నాగిరెడ్డిపేట్ మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి**

**సూర్య, నాగిరెడ్డి పేట్**

రైతు కుటుంబంలో పుట్టి రాజకీయంలో ప్రవేశించి ప్రజా సేవే తన లక్ష్యంగా ఎంచుకొని ప్రజలకు ఎల్లవేళలా సేవలందిస్తూ అంచెలం చెలుగా ఎదుగుతూ రాజకీయాల్లో రాణిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన నాయకుడు నాగిరెడ్డి పేట్ మండల తాజా మాజీ జడ్పీటీసీ ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి. కామారెడ్డి జిల్లా నాగిరెడ్డి పేట్ మండలంలోని ఆత్మకూరు గ్రామానికి చెందిన మనోహర్ రెడ్డి త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ ఎస్ పార్టీ అధిష్టానం తనకు అవకాశం ఇస్తే తిరిగి నాగిరెడ్డిపేట్ జడ్పీటీసీ స్థానం కు బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలుస్తానని ఆయన బుధవారం విలేకరులకు తెలిపారు. తనకు రాజకీయ గురువు తన తండ్రి రాం రెడ్డి అన్నారు.తన తండ్రి ఆత్మకూర్ గ్రామంలో 1978లో ఉప సర్పంచ్ గా, 1982లో సర్పంచ్ గా, అనంతరం ఎల్లారెడ్డి సహకార బ్యాంక్ డైరెక్టర్‌గా సేవలందించారని,అయన చూపిన ప్రజాసేవ మార్గమే తన రాజకీయ జీవితానికి పునాది అయ్యిందని మనోహర్ రెడ్డి తెలిపారు.



**అంచెలంచెలుగా రాజకీయ ఎదుగుదల**

సాధారణ ఒక కార్యకర్తగా తాను రాజకీయాల్లో అడుగు పెట్టి రాజకీయంగా ఒక్కో మెట్టుగా ఎదుగుతున్నట్టు మనోహర్ రెడ్డి తెలిపారు. 1989 నాగిరెడ్డిపేట మండల కాంగ్రెస్ యువజన సంఘం అధ్యక్షుడిగా,1992-98 వరకు తాండూర్ కిచ్చెనపేట సహకార సంఘం డైరెక్టర్ గా, 2008 జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, 2014 ఆత్మకూర్ ఎంపీటీసీగా , 2014 ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా పనిచేసినట్టు అని తెలిపారు. 2019 లో జరిగిన జడ్పీటీసీ ఎన్నికల్లో నాగిరెడ్డిపేట జడ్పీటీసీగా పోటీ చేసి 2,023 ఓట్ల మెజారిటితో ప్రాభవ గెలుపొందినట్టు, అనంతరం రాష్ట్ర జడ్పీటీసీల ఫోరం ప్రధాన కార్యదర్శిగా పనిచేసినట్టు ఆయన తెలిపారు. 2021 అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున బీఆర్ఎస్ పార్టీలో చేరినట్టు ఆయన తెలిపారు. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నట్టు ఆయన తెలిపారు

## మాదాక ద్రవ్యాల దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని జంగంపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు మానసిక సమస్యలు, మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన జిల్లా మానసిక వైద్యాధికారి డాక్టర్ రమణ మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా తమ చదువును కొనసాగించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. చదువుకునే సమయంలో ఎదురయ్యే అవరోధాలను అధిగమించి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు మార్గదర్శకత్వంలో నడుచుకోవాలన్నారు. ఇలాంటి సమయంలో యువత ముఖ్యంగా విద్యార్థులు చెడు మార్గాల పట్ల ఆకర్షితులు కాకుండా ఉండాలని సూచించారు. టీనేజ్ వయసులో వచ్చే



అవరోధాలను విద్యార్థులకు వివరించారు.మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మన కుటుంబాల్లో,చుట్టుపక్కల, సమాజంలో మత్తు పదార్థాలను వినియోగించడం వల్ల ఏర్పడే దుష్పరిణామాలపై తెలియజేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రపంచంలో మొదటి స్థానంలో రోడ్డు యాక్సిడెంట్ల ద్వారా ఎక్కువమంది యువత చనిపోతున్నారని, రెండవ స్థానం డిప్రెషన్ మూలంగా యువత విద్యార్థులు మరణిస్తున్నట్లు వివరించారు. డిప్రెషన్ కి ముఖ్య కారణం వాళ్లు అనుకున్నది సాధించలేక పోవడం ప్రధాన కారణం. విద్యార్థులు లక్ష్యాలకు అనుగుణంగా నడుచుకోవాలని, పరీక్షల్లో ఫెయిలయ్యామని, తక్కువ మార్కులు వచ్చాయని ఆత్మహత్య ప్రేరేపిత ఆలోచనలకు తావివ్వొద్దని సూచించారు. ఎవరికైనా మానసిక సమస్యలు తలెత్తితే నేరుగా తమను సంప్రదించాలని లేదా ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 14416 ను సంప్రదించి తగిన కౌన్సిలింగ్ తీసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, జిల్లా సైకియాట్రిక్ సోషల్ వర్కర్ డా.రాహుల్, ఉపాధ్యాయులు లింబాద్రి, కిషన్, రాజు, నరేందర్, ప్రవీణ, లింగం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను బోయినపల్లిలోనే కొనసాగించాలి

**- బీఎస్పీ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాంకాళి తిరుపతి**

**సూర్య, వేములవాడ**



గత పది సంవత్సరాల క్రితం మంజూరైన బోయినపల్లికి కేటాయించిన గురుకుల పాఠశాలను బోయినపల్లిలోనే కొనసాగించాలని బహుజన్ సమాజ్ పార్టీ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాంకాళి తిరుపతి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటగా మంజూరైన సంవత్సరం రుక్మాపూర్ లో ఉండడం జరిగింది అదేవిధంగా మరి విలాసాగర్ లో నాలుగు సంవత్సరాలు ఉంచడం జరిగిందని, తదనంతరం వేములవాడకు ఈ గురుకుల పాఠశాలను షిఫ్ట్ చేసి దాదాపుగా అక్కడ ఐదు సంవత్సరాలు కావస్తుందన్నారు. ఇప్పుడు మళ్లీ కొత్తగా ఒక పది రోజుల్లోపు మళ్ళీ గంగాధరకు మారుస్తున్నారని అన్నారు. బోయినపల్లిలో పక్కా భవనాలు దొరకలేదా అని నిలదీశారు. పని చేసే ఉపాధ్యాయులకు మరి మెరుగైన సౌకర్యం కల్పించడం కోసం గురుకుల పాఠశాలను షిఫ్ట్ చేస్తున్నారా అని ఆయన ప్రశ్నించారు. ఇంతకుముందు ఒకసారి ఈ గురుకుల పాఠశాల కోసం స్థల పరిశీలన చేయడం జరిగిందని, అందులోనే పక్కా భవనం నిర్మించి, బోయినపల్లికి గురుకుల పాఠశాలను సౌకర్యం కల్పిస్తే, బోయినపల్లికి నిత్యం రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని సూచించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో గురుకుల పాఠశాల ఉంటుందని, లేదంటే బోయినపల్లిలో ఉన్నటువంటి హైస్కూల్ ప్రాంగణం కూడా మరి అందులో మెయింటినెన్స్ చేపిస్తే అక్కడ కూడా గురుకుల పాఠశాల నడవడానికి అవకాశం ఉందన్నారు. అది కాదంటే నర్సింగాపూర్ లో ఉన్నటువంటి పాఠశాలలో కూడా సౌకర్యం కల్పించేందుకు వీలుగా ఉందన్నారు. దీని మీద ఆలోచించాల్సిందిగా ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు.

## పిల్లల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందింప చేయడమే బాలసభ లక్ష్యం

**-ప్రధానోపాధ్యాయులు రంగు జగదీశ్వరాచారి**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



పిల్లల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందింప చేయడమే బాలసభ లక్ష్యం అని ప్రధానోపాధ్యాయులు రంగు జగదీశ్వర చారి అన్నారు. బుధవారం పెగడపల్లి ఉన్నత పాఠశాలలో బాలసభ మరియు సెల్ఫ్ గవర్నెన్స్ డే ఘనంగా నిర్వహించారు. ఉదయం పూట నిర్వహించబడిన సెల్ఫ్ గవర్నమెంట్ డే సందర్భంగా పిల్లలే ఉపాధ్యాయులుగా మారి వివిధ తరగతులను నిర్వహించారు. మధ్యాహ్నం పూట నిర్వహించిన బాలసభ సందర్భంగా పిల్లలు వివిధ అంశాల్లో వారి ప్రతిభను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రంగు జగదీశ్వర చారి మాట్లాడుతూ విద్యార్థుల్లోని నాయకత్వ లక్షణాలను పెంపొందింప చేయడానికి ప్రతినెల మూడవ శనివారం బాలసభ నిర్వహించబోతున్నట్టు తెలియజేశారు. కాబట్టి విద్యార్థులందరూ విద్యాపరమైన అంశాల్లే కాకుండా వివిధ సాంస్కృతిక అంశాల్లో కూడా ముందుండి వారికి ఇష్టమైన అంశాల్లో ప్రతిభను ప్రదర్శించాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఈనెల 27,28,న కామారెడ్డి జిల్లా లో కవిత పర్యటన

**- కామారెడ్డి జిల్లా జాగృతి అధ్యక్షులు ఎదురుగట్ల సంపత్ గౌడ్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



తెలంగాణ జాగృతి జనం బాట 27 28న తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కామారెడ్డి జిల్లా పర్యటనలో భాగంగా నాలుగు నియోజకవర్గాలు బాన్సువాడ, ఎల్లారెడ్డి కామారెడ్డి,జుక్కల్ నియోజకవర్గాల్లో మొదటి రోజు,పలు సమస్యల పై రెండవ రోజు, కవి మేధావుల సదస్సు, కామారెడ్డి వరద లో ఆస్తి నష్టం జరిగిన జి ఆర్ కాలనీ కౌండిన్య కాలనీ బాధితులతో కవిత గారు మాట్లాడుతారు, .ప్రెస్ మీట్ మరియు ఇతర కార్యక్రమాలు విస్తృతంగా కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా కవితక్క పర్యటించడం జరుగుతుందని మీడియ సమావేశం లో కామారెడ్డి జిల్లా జాగృతి అధ్యక్షులు సంపత్ గౌడ్ మాట్లాడుతూ..జాగృతి అధ్యక్షురాలు కవిత గారికి కామారెడ్డి జిల్లా జాగృతి నాయకులు మహిళలు స్టూడెంట్, యూత్ నాయకులు భారీ ఎత్తున హాజరై ఘనంగా స్వాగతం పలుకుతామని జాగృతి జిల్లా అధ్యక్షులు సంపత్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమం లో బీసీ కామారెడ్డి జాగృతి జిల్లా అధ్యక్షులు కుంటా రవి, కామారెడ్డి జాగృతి మహిళ అధ్యక్షురాలు వసంత, జిల్లా జాగృతి ఆటో యూనియన్ అధ్యక్షులు ఎండి అల్తాఫ్, జిల్లా జాగృతి ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి వాడికరి సురేందర్ రావు జిల్లా జాగృతి నాయకులు జొన్నల వినోద్, జొన్నల రాము,జిల్లా మహిళ నాయకురాలు జాగృతి కార్యకర్తలు పాల్గొన్నారు.

## 23న పెద్ద పోచమ్మ ఆలయ ప్రారంభ, విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపన

**సూర్య బోధన్**



బోధన్ పట్టణ 16వ వార్డులోని పెద్ద పోచమ్మ ఆలయ పునర్నిర్మాణం పూర్తి కావడంతో, మహాలక్ష్మి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 23న అమ్మవారి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపన మహోత్సవం నిర్వహించడం జరగనుందని కమిటీ తరఫున మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ కమిటీ అధ్యక్షులు గంగాధర్ రావు పట్వారి, ప్రధాన కార్యదర్శి బీర్కూర్ శంకర్ (బుజ్జి) మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్టాపనలో భాగంగా మూడు రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు జరగనున్నాయనీ, 21న దేవత ఊరేగింపు, గోపూజ, 22న హోమము, 23న యంత్ర, శిఖర, విగ్రహ ప్రతిష్ఠాపనతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు, స్థానిక ఎమ్మెల్యే ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి, పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ హాజరవుతారని సభ్యులు తెలిపారు. గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కమిటీ కోరింది. కార్యక్రమ ఏర్పాట్లలో కమిటీ అధ్యక్షుడు గంగాధర్ పట్వారీ, ప్రధాన కార్యదర్శి బీర్కూర్ శంకర్, కోశాధికారి శ్రీనివాస్, సభ్యులు సంగ్రామ్, పోశెట్టి, బాలకృష్ణ, మారుతి మందిరం మాజీ చైర్మన్ గుండెడి శంకర్, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల ద్వారా వేగవంతంగా ధాన్యం సేకరణ సకాలంలో డబ్బులచెల్లింపులు

**- కలెక్టర్ ను అభినందించిన రైతులు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డిజిల్లా లోని ఎల్లారెడ్డి మండలంధర్మారెడ్డి గ్రామ రైతులు బుధవారం రోజున జిల్లా కలెక్టర్‌కు కలసి కృతజ్ఞతలు తెలియజేశారు. నూతన కొనుగోలు సీజన్ ప్రారంభమైన నెలలోపే ధాన్యం కొనుగోలు పూర్తి చేసి, రైతుల ఖాతాల్లో పూర్తిస్థాయిలో చెల్లింపులు జమ చేయడం పట్ల ధర్మారెడ్డి గ్రామ రైతులు జిల్లా కలెక్టర్‌ను కలిసి ధన్యవాదాలు తెలిపారు.ఇందిరా క్రాంతి పథకం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం ద్వారా వేగవంతంగా ధాన్యం సేకరణ జరగడం, రైతుల వద్ద నుండి ఒక గింజ కూడా నష్టపోకుండా మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేయడం పట్ల రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. సకాలంలో చెల్లింపులు రావడంతో తమకు పెద్ద ఉపశమనంగా మారిందని వారు పేర్కొన్నారు .ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించడంలో ధర్మారెడ్డి గ్రామ రైతులు చూపిన సహకారాన్ని జిల్లా కలెక్టర్ ప్రశంసించారు. రికార్డు స్థాయిలో పనితీరు చేసి జిల్లాను రాష్ట్రంలో ఆదర్శంగా నిలబెట్టడంలో ముఖ్యపాత్ర పోషించిన ఐకేపీ సీసీ ఇన్చార్జి కొమ్మ దత్తు, కేంద్ర సిబ్బంది, మహిళా సమాఖ్య కమిటీ సభ్యులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు .కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, ఏపీఎం రామ్ నారాయణ గౌడ్, రైతులు నారాయణ, దేవయ్య, సాయిబాబా, U.నారాయణ తదితరులు పాల్గొన్నారు.